ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 05.10.2024 సమయం: 15.00 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ నుంచి జాతీయ స్థాయిలో మాజీ కేంద్ర మంత్రి జి. వెంకటస్వామి అందించిన సేవలు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు.

2 రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే ఒక సమగ్ర విధానాన్ని అమలులోకి తెస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

3. ఛత్తీస్ ఘడ్ లో నిన్న జరిగిన ఎన్కౌంటర్ లో మరణించిన మావోయిస్టుల సంఖ్య 40కి చేరింది. ఈ ఎన్కౌంటర్ పై విచారణ జరిపించాలని పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది.

4. అర్హులైన రైతులకు పూర్తి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కందుకూరులో బీఆర్ఎస్ పార్టీ రైతులతో ధర్నా నిర్వహించింది.

**<u>వెంకట స్వామి 95 వ జయంతి</u>**

కేంద్ర మాజీ మంత్రి వెంకట స్వామి 95వ జయంతి సందర్భంగా ఆయనకు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నివాళి అర్పిస్తున్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో వెంకట స్వామి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఈ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ లోనూ, ముఖ్యంగా తెలంగాణ ప్రాంత ప్రజలకు , పేదల సముద్ధరణ కోసం వెంకట స్వామి అందించిన సేవలను ఈ సందర్భంగా పలువురు వక్తలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణా ప్రాంతంనుంచీ జాతీయ స్థాయిలో ఖ్యాతి గాంచిన కొద్ది మందిలో కాకా గా పేరుగాంచిన వెంకట స్వామి ఒకరని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర

సాధనలో కాకాది కీలక పాత్ర అనీ చెప్పారు. మూసీ సుందరీకరణ వివాదంపై మాట్లాడుతూ... మూసీ నిర్వాసితులను ఆదుకునేందుకు సూచనలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష పార్టీలను కోరారు. అవసరం అయితే రాష్ట్ర పోలీసు అకాడమీ గ్రౌండ్స్ ను మలక్ పేట్ గ్రౌండ్ ను పేదల ఇళ్ళ కోసం కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. స్వార్థ ప్రయోజనాలకోసమే ప్రతిపక్షాలు పేదలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆరోపించారు . అంతకు ముందు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ , విద్యార్థి దశ నుంచీ అంచెలంచెలుగా ఎదుగుతూ , నిరు పేదల కోసం నిరంతరం వెంకటస్వామి కృషి చేశారని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ , పార్లమెంటు సభ్యులు మల్లు రవి , గడ్డం వంశీ కృష్ణ , అనిల్ కుమార్ యాదవ్ , శాసనమండలి సభ్యులు కోదండరాం సహా పలువురు నాయకులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

--------MSL

**PONGULETI**

రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే ఒక సమగ్ర విధానాన్ని అమలులోకి తెస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేలిటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా , తిరుమలగిరి మండలం నెల్లికల్ గ్రామంలో ధరణి సంబంధిత సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన భూ సర్వే ను మంత్రి ఈ రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే అధికారుల బృందం , రైతులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ... కొత్త ఆర్.వో.ఆర్ చట్టం రూపుదిద్దుకుంటుందోని చెప్తూ... ధరణి స్థానంలో భూమాత యాప్ తీసుకొస్తామని చెప్పారు. అలాగే , పేదలకు డిసెంబర్ తొమ్మిది నుంచి ఇళ్ల పట్టాలు అందజేస్తామని మంత్రి పేర్కొన్నారు.

పీటీసీ, నల్లగొండ

**<u>TIRUPATI</u>**

తిరుమల పవిత్రత కాపాడేలా పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులను ఆదేశించారు. రెండోరోజు తిరుమలలో పర్యటించిన చంద్రబాబు నాయుడు అత్యాధునిక వకుళామాత కిచెన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా టీటీడీ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినపడకూడదని , ప్రశాంతతకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని , సామాన్యులకు ప్రాధాన్యత పెరగాలని సూచించారు. మరోవైపు తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజైన ఈ ఉదయం వేంకటేశ్వరస్వామి చిన్నశేష వాహనంపై ఊరేగారు. రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు స్వామి వారికి హంస వాహన సేవ నిర్వహిస్తారు.

Desk

**PM KISAN**

రైతులకు వ్యవసాయ పెట్టుబడి సాయంగా అందించే ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 18వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ రోజు విడుదల చేశారు. మొత్తం 20 వేల కోట్ల రూపాయిలు, దేశ వ్యాప్తంగా 9 కోట్ల 40 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ చేశారు. పీఎం కిసాన్ యోజన ద్వారా ప్రతి సంవత్సరం నాలుగు నెలలకు ఒకసారి మూడు విడతల్లో 2 వేల రూపాయిలు జమా చేస్తారు.

NSD

**KOTTAGUDEM**

విద్యార్థులు వృత్తి నైపుణ్యాలు సాధించి , ఇంటికో ఉద్యోగం సాధించి ఆదర్శంగా నిలవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులోని ముత్యాలమ్మనగర్ ఐటిఐ కాలేజీ సమీపంలో నిర్మిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కు ఎమ్మెల్యే ఈరోజు భూమి పూజ చేశారు.

పీటీసీ, కొత్తగూడెం.

**PRERANA UTSAV-BYTE**

ప్రయోగాత్మక విద్యను ప్రోత్సహించడానికి కేంద్ర  ప్రభుత్వం ప్రేరణ ఉత్సవాన్ని నిర్వహిస్తోందని మహబూబ్ నగర్ జిల్లా ప్రేరణ కార్యక్రమ నోడల్ అధికారి భాస్కర్ తెలిపారు. ప్రేరణ కార్యక్రమంలో భాగంగా గుజరాత్ లోని వాదర్ గ్రామ పాఠశాలను సందర్శించిన ఆయన... ఈ మా ఆకాశవాణి ప్రతినిధి శాంతి సుజీత్ తో మాట్లాడుతూ....

(BYTE)

PTC, వనపర్తి

**CHHATTISGARH-MAOISTSBODIES RECOVER:**

ఛత్తీస్ ఘడ్ లోని నారాయణపూర్  జిల్లా సరిహద్దుల్లో  నిన్న జరిగిన ఎన్కౌంటర్ స్థలం నుంచి మరో తొమ్మిదిమంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. దీంతో ఈ ఎన్కౌంటర్ లో మరణించిన మావోయిస్టుల సంఖ్య  40కి చేరిందని స్థానిక ఎస్పీ ప్రభాత్ కుమార్ చెప్పారు. మావోయిస్టులకు వ్యతిరేక ఆపరేషన్ లో భాగంగా జిల్లా రిజర్వ్ ఘార్డ్ ప్రత్యేకత బృందం ఆ ప్రాంతంలో నిన్న గాలింపు జరుపుతుండగా ఈ ఎన్కౌంటర్ జరిగింది. కాగా , ఆ ప్రాంతానికి సిఆర్పిఎఫ్ జిల్లా రిజర్వు గార్డ్ కి చెందిన అదనపు దళాలను కూడా తరలించారు. కాగా , ఎన్ కౌంటర్ జరిగిన ప్రదేశంలో బలగాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. కాగా , ఈ ఎన్ కౌంటర్ పై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించాలని , పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది. నిన్న జరిగిన బూటకమని ఆరోపించింది.

NSD

**DHARNA BRS**

అర్హులైన రైతులకు పూర్తి రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కందుకూరులో బీఆర్ఎస్ పార్టీ రైతులతో ధర్నా నిర్వహించింది. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలిసి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తారకరామారావు మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చిన మొదటిరోజే రుణమాఫీపై సంతకం చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పది నెలలైనా అర్హులకు రుణమాఫీ చేయలేదని విమర్శించారు. రైతులకు, కౌలురైతులకు రైతు భరోసా కింద ఏటా  15 వేల రుపాయిలు ఇస్తానని , వడ్లకు  500 రూపాయిల బోనస్ ఇస్తామని మోసం

చేశారని ఆయన ఆరోపించారు. తమ ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం రైతుల దగ్గర నుంచి సేకరించిన 14 వేల ఎకరాల భూములనే ఫోర్త్ సిటీ కోసం వాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

CNE

**KTR & BATHUKAMMA**

తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక అయిన బతుకమ్మ పండుగను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగను నిర్వహించుకునేందుకు నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. బతుకమ్మ చీరెలను రద్దు చేసి , ఏం సందేశమిస్తున్నారో చెప్పాలని తన ఎక్స్ ఖాతాలో ఆయన డిమాండ్ చేశారు. కాగా, బతుకమ్మ పండుగలో భాగంగా ఇవాళ నాలుగో రోజు, రాష్ట్ర వ్యాప్తంగా నానే బియ్యం బతుకమ్మను జరుపుకుంటారు. నానబోసిన బియ్యం , పాలు, బెల్లం కలిపిన వంటకాలు నైవేద్యంగా సమర్పిస్తారు కాబట్టి , ఈ బతుకమ్మకు , నానే బియ్యం బతుకమ్మ అనే పేరుతో పిలుస్తారు.

X, Desk

**NIRMAL**

నిర్మల్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పొందేలా వృత్తి నైపుణ్య శిక్షణ అందించాలని ఆ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. నిన్న సాయంత్రం ఆమె జిల్లాస్థాయి వృత్తి నైపుణ్య సొసైటీ ప్రతినిధులతో సమావేశమై మాట్లాడుతూ... జిల్లాలోని ఐటీఐ , పాలిటెక్నిక్ తదితర వృత్తి నైపుణ్య కేంద్రాల ద్వారా నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వాలని చెప్పారు.

పిటిసి, నిర్మల్

**KAMAREDDY-HOSPITALS**

జిల్లాలోని వైద్యాధికారులు సమయపాలన పాటించాలని , కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చెప్పారు. కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 9 గంటల 45 నిమిషాలకు కూడా పలువురు వైద్యులు ఆసుపత్రి విధులకు హాజరు కాకపోవడం పట్ల ఆయన అగ్రహం వ్యక్తం చేశారు.

పీటీసీ, సిరిసిల్లా

**DSC-ASIFABAD**

డీఎస్సీ నియమాకాలకు సంబంధించి ధృవీకరణ పత్రాల పరిశీలన ఈ సాయంత్రం ముగుస్తుందని ఆసిఫాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య తెలిపారు. ప్రభుత్వ విధించిన గడువు ప్రకారం ఈ సాయంత్రం ఐదు గంటల లోపు 1:3 నిష్పత్తిలో సందేశాలు వచ్చిన అభ్యర్థులకు పరిశీలన ఉంటుందని పేర్కొన్నారు.

పీటీసీ, అసిఫాబాద్

**WEATHER UPDATE**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు , రేపు ఓ మోస్తారు నుంచి బారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, నల్లగొండ, మహబుబ్ నగర్, మెదక్ జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. కాగా , ఈ ఉదయం హైదరాబాద్ సహా రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల వర్షం కురిసింది.

PN

**NAGARJUNA**

సినీ నటుడు అక్కినేని నాగార్జునపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని 'జనం కోసం' సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి, హైదరాబాద్ మాధాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ్మిడికుంట చెరువును కబ్జా చేసి అక్రమంగా ఎన్ కన్వెన్షన్‌ను నిర్మించారని ఆయన ఆరోపించారు. ఇరిగేషన్ చట్టాలను ఉల్లంఘించి , నిర్మాణాలు చేపట్టిన నాగార్జునపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని భాస్కరరెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

HYD-PTC